


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 13 జూన్ 2026 | పేజీలు : 10


## అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి



-పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టండి..

-నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి కావాల్సిందే..

-పాలకవర్గం సభ్యులు, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి..

-ఇస్నాపూర్ డంప్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం..

-ఐదు మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై సమీక్ష..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

## విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం



మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శిక్షణ

పరిశుభ్రమైన వంటశాలలు.. పోషకాహార భోజనాలే ధ్యేయం

ప్రధానోపాధ్యాయులు, వంట కార్మికులకు అవగాహన కార్యక్రమం

## మత్తు పదార్థాలను నియంత్రించాలి





కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా చర్యల అమలు ,మత్తు పదార్థాల నిర్మూలనపై శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ప్రమా దాలకు గురయ్యే ప్రాంతా లను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు రెండు రోజుల విజ్ఞాన యాత్ర



**ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ తోటల సందర్శనకు రైతుల బృందం**

**సంగారెడ్డి,(ప్రజా జ్యోతి) జూన్ 12:-** రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంపొందించి, శాస్త్రీయ సాగు పద్ధతులను ప్రోత్సహించేందుకు జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతుల కు రెండు రోజుల ఆయిల్ పామ్ విజ్ఞాన యాత్రను గురువారం అడిషనల్ కలెక్టర్ సంగీత జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ ఆయిల్ పామ్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ విజ్ఞాన యాత్రకు సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి గల 22 మంది రైతులను ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనకు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో తీసుకెళ్లినట్లు జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వర తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ సంగీత రైతుల బృందం విజ్ఞాన యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయక పంట అని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ముందుకు రావాలని సూచించారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ విజ్ఞాన యాత్రలో రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి సాగు విధానాలు, నాణ్యమైన మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి వినియోగ పద్ధతులు, పంట దిగుబడులు, కోత అనంతర నిర్వహణ, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖి సమావేశమై వారు అనుసరిస్తున్న సాగు పద్ధతులు, పంట ద్వారా పొందుతున్న ఆదాయం, ఎదుర్కొన్న సవాళ్లు మరియు వాటి పరిష్కార మార్గాలపై ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ విజ్ఞాన యాత్ర ద్వారా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మరింత అవగాహన పెరిగి, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టేందుకు ప్రోత్సాహం లభిస్తుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్

**--2026 నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలి**

**ప్లాస్టిక్ రహిత సంగారెడ్డి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి::**

**మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్**






**సంగారెడ్డి (ప్రజా జ్యోతి) జూన్ 12:-** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్--2026 నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయాలని సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ పిలుపునిచ్చారు. గురువారం సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో కలిసి ప్లాస్టిక్ నిషేధం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్--2026 నిబంధనలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి అధికారిణి విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణానికి తీవ్ర హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేసి, వాటికి బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్--2026 నిబంధనల ప్రకారం తడి, పొడి, హానికర వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేసి, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా పరిశుభ్రమైన పట్టణాల నిర్మాణం సాధ్యమవు తుందని తెలిపారు. సదస్సులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వ్యాపార సంఘాల ప్రతినిధులకు బట్ట సంచులను పంపిణీ చేసి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు ప్రత్యామ్నాయంగా వాటి వినియోగాన్ని ప్రోత్సహించారు. ప్లాస్టిక్ రహిత సంగారెడ్డి నిర్మాణానికి వ్యాపారవేత్తలు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కృషి చేయాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కిరాణా దుకాణాల సంఘం ప్రతినిధులు, బేకరీ షాప్ అసోసియేషన్ సభ్యులు, వ్యాపారవేత్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 12:** పిల్లలను నీటిలో పడేసి తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేటలో చోటుచేసు కుంది. వివరాలలోకి వెళితే నారాయణ ఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన జి.కృష్ణకు (35),భార్య, కొడుకు రక్షిత్(8),కూతురు అనన్య (6)ఉన్నారు.కృష్ణ ఏ పనిపాట లేకుండా మద్యం సేవిస్తూ కుటుం బాన్ని పట్టించుకునే వాడు కాదు.స్వంత గ్రామంలో బ్రతుకలేక కుటుంబంతో సహా హైదరా బాద్ వలసవెళ్లారు.అక్కడ కూడ భార్య మాత్రమే పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేది. గురువారం కృష్ణ తన ఇద్దరు పిల్లలను తీసుకొని కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వద్దకు వెళ్ళాడు. కృష్ణ పిల్లలిద్దరికి బిర్యాని తినిపించి,నీటి ఒడ్డున వాళ్లతో ఆడుకు న్నాడు. అనంతరం బోటులో చెరువు మధ్యలోకి తీసుకెళ్లి కొడుకు రక్షిత్(8),కూతురు అనన్య(6) లను నీటిలోకి తోసి తండ్రి కృష్ణ (35) ఆత్మహత్య చేసుకున్నాడు. ఒడ్డున ద్విచక్ర వాహనం చూసి ఇతరులు నిజాంసాగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగప్రవేశం చేసి వాహనం ఆధారంగా మృతుడి వివరాలు తెలుసుకొని కు టుంబ సభ్యులకు సమాచారం అందించారు.పోలీసులు మృత దేహాలను వెలికితీసి పోస్ట్ మార్టమ్ నిమిత్తం బాన్సువాడా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 12:** బోరంచ నుంచి నారాయ ణఖేడ్ పట్టణానికి సరఫరా అయ్యే మంచినీటి పంపింగ్ మోటార్ వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకొచ్చిన మట్టి పేరుకుపో వడంతో తాగునీటి సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడ నట్లు మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి తెలిపారు. ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఈ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత ప్రాంతంలో జేసీబీ సహాయంతో కాలువ తవ్వకం పనులు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. పనులు పూర్తయ్యే వరకు పట్టణ ప్రజలు సహనం పాటించి మున్సిపాలిటీకి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నీటి సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని, సమస్య పరిష్కారమైన వెంటనే సాధారణ నీటి సరఫరా పునఃప్రారంభమవుతుందన్నారు.

# అభివృద్ధిని అడ్డుకునేందుకే అసత్య ప్రచారం





ప్రెస్‌మీట్ లో వివరాలు వెల్లడించిన నేరడిగుంట సర్పంచ్ సాయికిరణ్

**అందోలు, జూన్ 12 (ప్రజాజ్యోతి):** గత కొద్దిరోజులుగా తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలపై నేరడిగుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ తీవ్రంగా స్పందించారు. గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం ఆధారాలతో సహా ప్రత్యేక ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయికిరణ్ మాట్లాడుతూ.. తాను సర్పంచ్‌గా ఎన్నికై ఐదు నెలల 21 రోజులు పూర్తయ్యాయని, ఈ కాలంలో గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేశానని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఇప్పటివరకు ఒక్క గజం స్థలం గానీ, ఒక్క గుంట భూమి గానీ కబ్జా చేసిన చరిత్ర లేదని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, సహకారంతో పారదర్శకంగా ప్రజాసేవ చేస్తున్నానని పేర్కొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల్లో తనకు పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక కొందరు వ్యక్తులు వ్యక్తిగత కక్షలతో తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కుటుంబ విషయాలను రాజకీయాలకు ముడిపెట్టి తన పరువుకు భంగం కలిగించే కుట్ర జరుగుతోందని అన్నారు. అంతేకాకుండా తన అనుచరుడిపై దాడి చేయించడం వంటి సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లో తనపై వచ్చిన ప్రతి ఆరోపణకు సంబంధించిన వివరాలను, ఆధారాలను ప్రజల ముందుంచినట్లు సాయికిరణ్ తెలిపారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై రాజకీయంగా విమర్శలు చేయడాన్ని స్వాగతిస్తానని, కానీ వ్యక్తిగత, కుటుంబ అంశాలను రాజకీయాల్లోకి లాగడం సరైన పద్ధతి కాదన్నారు. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి. ప్రజా సమస్యలపై చర్చించాలి. వ్యక్తిగత జీవితాలపై దాడులు చేయడం, అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామాభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నేరడిగుంట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో ఉపసర్పంచ్ కొదండ ఈశ్వర్, మాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్, సంగమేశ్వర్, గ్రామ పెద్దలు బాపిరెడ్డి, గున్నాల నాగప్ప, వార్డు సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌కు మద్దతు ప్రకటించారు.

# పర్యావరణ పరిరక్షణ పోటీల విజేతలకు అవార్డులు






**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 12:** సమస్త ప్రాణికోటి పరిరక్షణే ధ్యేయంగా, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో విజేతలైన నారాయణఖేడ్ జెడ్‌పీహెచ్ఎస్ విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. సంగారెడ్డి జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కెవీఎస్ ప్రసాద్ రెడ్డి విజేతలైన వైష్ణవి, సహస్ర, నందిని, శ్రీరామ్, సాయి తేజ, జగదీష్‌లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై నారాయణఖేడ్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో సృజనాత్మకతతో పాటు పర్యావరణంపై అవగాహన పెంపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ చెట్ల పెంపకానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి అనురాధ, ప్రధానోపాధ్యాయులు మన్మథ్ కిషోర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య, ఫారెస్ట్ బీట్ అధికారులు కృష్ణ గౌడ్, సంజీవ్, వనజ తదితరులు పాల్గొన్నారు.

## వన సంపదకు హాని చేస్తే.. జైలుకే

నర్సాపూర్ అటవీ క్షేత్రాధికారి దివ్య

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్, కౌడిపల్లి, శివంపేట్ మండలాల పరిధిలో అటవీ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవని నర్సాపూర్ అటవీ క్షేత్రాధికారి దివ్య హెచ్చరించారు. అడవుల్లోకి అక్రమంగా ప్రవేశించడం, చెట్లు నరకడం, భూములు ఆక్రమించడం, నిప్పు పెట్టడం, ఇసుక, మట్టి తరలించడం, వన్యప్రాణులను వేటాడటం తీవ్ర నేరాలని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే అటవీ సంరక్షణ, వన్యప్రాణి, వాల్టా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడమే కాకుండా.. నేరాలకు ఉపయోగించిన ట్రాక్టర్లు, లారీలు, జేసీబీలు, బైక్‌లను జప్తు చేసి ప్రభుత్వపరం చేస్తామని హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ (జి) ప్రకారం ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని, అటవీ నేరాలు జరుగుతుంటే వెంటనే రేంజ్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు.

## బాలకార్మిక వ్యవస్థ సమాజానికి శాపం

లీగల్ సర్వీస్ న్యాయవాది రాజు నాయక్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** సమాజానికి శాపంగా మారిన బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లీగల్ సర్వీస్ న్యాయవాది కాట్రోత్ రాజునాయక్ పిలుపునిచ్చారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తుల్జారంపేటలో డ్వాక్రా మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. చిన్నారులను పనుల్లో పెట్టకుండా ప్రభుత్వ బడులు, హాస్టళ్ల సౌకర్యాలను వాడుకుని నాణ్యమైన విద్య అందించాలన్నారు. చట్టవిరుద్ధంగా బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలల హక్కుల పరిరక్షణలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది స్వరూపరాణి, రవినాయక్, ఐకేపీ సీసీ ప్రమీల, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి నెలా అప్పు వాయిదాలు చెల్లించాలి



నర్సీపూర్ వెలుగు గ్రామైక్య సంఘం నెలవారీ సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. సమావేశంలో సిసి సావిత్రి మాట్లాడుతూ గ్రూప్ సభ్యులు తీసుకున్న అప్పు వాయిదాలు సకాలంలో చెల్లిస్తేనే తిరిగి కొత్త అప్పులు ఇవ్వడం జరిగి వృద్ధిలోకి వస్తారన్నారు. బకాయిలు పెడితే బ్యాంకు కొత్త రుణాలు ఇవ్వకపోతే వడ్డీ లేని రుణాలను పొందే అవకాశం కోల్పోయి ప్రైవేటు అప్పులతో చాలా నష్టపోతారన్నారు. ఈసమావేశంలో నర్సీపూర్ గ్రామ సచివాలయం మాస నివేదిక విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సంఘం కార్యదర్శి సుజాత, వార్డు సభ్యులు ఎల్లమ్మ, మౌనిక, సిసి సావిత్రి,విఒఎ ప్రవీణ్, గ్రూప్ లీడర్లు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్ ముజమ్మిల్




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 12:** విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ముజమ్మిల్‌కు శనివారం ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పోలీసు శాఖలో విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో చూపిన కృషిని గుర్తించి ఎస్పీ ఈ ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రాసుల శ్రీశైలంతో పాటు సహచర పోలీసు సిబ్బంది ముజమ్మిల్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు.

## జర్నలిస్టుల ఐక్యతకు మహాసభ వేదిక కావాలి

**అందోల్ మీడియా ప్రతినిధులతో ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైజల్ అహ్మద్**



**అందోలు, జూన్ 12 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యలు, హక్కులు, సంక్షేమ అంశాలపై చర్చించేందుకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైజల్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం అందోల్ ప్రాంత జర్నలిస్టు నాయకులతో ఆయన సమావేశమై మహాసభ నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టుల భాగస్వామ్యంతో మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, సంక్షేమం, సంఘ బలోపేతం, నూతన సవాళ్లు వంటి అంశాలు మహాసభలో ప్రధానంగా చర్చకు రానున్నట్లు తెలిపారు. మహాసభ నిర్వహణకు సంగారెడ్డి, జోగిపేట, జహీరాబాద్, పటాన్‌చెరు ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా మండలాల్లోని జర్నలిస్టులతో సమావేశాలు నిర్వహించి మహాసభకు విస్తృత మద్దతు కూడగట్టాలని నాయకులకు సూచించారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘ బలమని, ప్రతి విలేకరి మహాసభలో పాల్గొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఫైజల్ అహ్మద్ కోరారు. మహాసభ తేదీ, వేదికను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు వెంకటరెడ్డి, తాలూకా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూమయ్య, జర్నలిస్టు నాయకులు యాదగిరి, డాకూరి రాజేష్, గొర్లకాడి కుమార్, రాజేందర్, సత్యం, ఆనంద్, అజ్మత్ పాషా, సుమన్, సాహెద్ పాషా, అశోక్, సంజీవ్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

**-పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టండి..**
**-నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి కావాల్సిందే..**
**-పాలకవర్గం సభ్యులు, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి..**
**-ఇస్నాపూర్ డంప్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం..**
**-ఐదు మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై సమీక్ష..**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**





**పటాన్ చెరు (ప్రజాజ్యోతి)** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో ఇటీవల శంకుస్థాపన చేసిన 75 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు కమిషనర్ లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో ప్రతి మున్సిపాలిటీలో చేపట్టిన 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల పరిధిలో 50 శాతం పనులు ప్రారంభమయ్యాయని.. మిగిలిన పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కావడంలేదని చైర్మన్ జనార్ధన్, కమిషనర్ నాగేందర్ తెలిపారు. టెండర్ లు పొంది.. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లు అందరినీ బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో పాటు.. తిరిగి టెండర్లు రీ కాల్ చేయాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సూచించారు. గడ్డపోతారం పరిధిలో మొత్తం 15 పనులకు శంకుస్థాపన చేయగా.. వచ్చే వారంలో అన్ని పనులు ప్రారంభమవుతాయని కమిషనర్ తాన్య తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలకు జవాబుదారిగా పనిచేసినప్పుడే అధికారులు, ప్రజా ప్రతినిధులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఇస్నాపూర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతామని ఎమ్మెల్యే తెలిపారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 10 ఎకరాలు కేటాయించి.. బయో మైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి మున్సిపల్ పరిధిలో పది కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సంయుక్తంగా నిధులు అందించనున్నాయని.. ఇందుకు సంబంధించి ఆయా మున్సిపల్ పాలకవర్గాలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ వారి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ లు సుమలత, ప్రమీల, సుష్మ, కుమార్ గౌడ్, జనార్ధన్, వైస్ చైర్మన్ లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహేందర్ గౌడ్, కమిషనర్ లు వెంకట కిషన్, అజయ్ రెడ్డి, తాన్య, దశరథ్, నరేందర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## (NMEO-OP) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న

**ఈ విజ్ఞాన యాత్రకు సంగారెడ్డి** జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి గల 22 మంది రైతులను ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనకు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో తీసుకెళ్లినట్లు జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వర తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ సంగీత రైతుల బృందం విజ్ఞాన యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయక పంట అని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ముందుకు రావాలని సూచించారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ విజ్ఞాన యాత్రలో రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి సాగు విధానాలు, నాణ్యమైన మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి వినియోగ పద్ధతులు, పంట దిగుబడులు, కోత అనంతర నిర్వహణ, ప్రాసెసింగ్ మరియు

# కాలుష్య ఆరోపణలపై సమగ్ర విచారణకు ఆదేశాలు

ప్రజారోగ్యం, తాగునీటి భద్రతపై రాజీ లేదన్న మంత్రి దామోదర్

**అందోలు, జూన్ 12 (ప్రజాజ్యోతి):** మంజీర నది పరివాహక ప్రాంతంలో అక్రమ చేపల చెరువులు, నీటి కాలుష్యంపై ఇటీవల మీడియాలో వెలువడిన కథనాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేశాయి. ప్రజల ఆరోగ్యం, తాగునీటి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేయడం ఈ అంశానికి మరింత ప్రాధాన్యతను తెచ్చిపెట్టింది.

మంజీర జలాలు సంగారెడ్డి జిల్లాతో పాటు హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతంలో చేపల చెరువుల విస్తరణ, కాలుష్య ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితులపై వాస్తవాలను వెలికితీసేందుకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ, సాగునీటి శాఖ అధికారులను ప్రభుత్వం రంగంలోకి దింపింది.

**నీటి నమూనాల పరీక్షలకు ఆదేశాలు**

మంజీర జలాల నాణ్యతపై ప్రజల్లో ఎలాంటి అనుమానాలు తలెత్తకుండా నీటి నమూనాలను సేకరించి శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. కాలుష్యానికి కారణమవుతున్న అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖలకు సూచించింది.

ప్రజారోగ్యానికి లేదా తాగునీటి భద్రతకు ముప్పు కలిగించే పరిస్థితులు ఉన్నట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కాలుష్య నివారణ చర్యలను వెంటనే అమలు చేస్తామని మంత్రి హెచ్చరించారు. అక్రమంగా నిర్వహిస్తున్న చేపల చెరువులు పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయా అనే అంశం కూడా విచారణలో కీలకంగా మారనుంది.



**ప్రజల్లో పెరుగుతున్న ఆందోళన**

ఇటీవల మంజీర పరివాహక ప్రాంతంలో చేపల చెరువుల విస్తరణపై పర్యావరణవేత్తలు, స్థానిక ప్రజలు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి వనరులకు సమీపంలో చేపల చెరువులు ఉండటం వల్ల నీటి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు.

**ప్రభుత్వ చర్యలపై ఆసక్తి**

మంజీర జలాలపై ఆధారపడుతున్న లక్షలాది మంది ప్రజల ఆరోగ్యం, తాగునీటి భద్రత దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన విచారణ, నమూనాల పరీక్షల ఫలితాలపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. నివేదికలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా భవిష్యత్తులో అక్రమ చేపల చెరువులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# మత్తు పదార్థాలను నియంత్రించాలి





**రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించొద్దు**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 12:** కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా చర్యల అమలు ,మత్తు పదార్థాల నిర్మూలనపై శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ప్రమా దాలకు గురయ్యే ప్రాంతా లను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదా రులు సీటు బెల్టులు వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించా రు. విద్యార్థులు, యువత లో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు. అనుమా నాస్ప ద కార్యకలా పాలపై ని రంతర నిఘా ఉంచి, చట్ట వి రుద్ధంగా మత్తుపదార్థాల విక్ర యాలు, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని తెలి పారు. రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన విషయంలో ప్రతి శాఖ తన బాధ్య తను సమర్థవం తంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో, ఆర్ అండ్ బి ఈ, ఈ వేణు, డీఎస్పీలు ,జిల్లా రవాణా శాఖ అధికారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఎక్సైజ్ అధికారులు,మున్సిపల్ అధికారులు ,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్‌ను విడనాడదాం..

**మున్సిపల్ కమిషనర్ సాయికుమార్**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పర్యావరణానికి ముప్పుగా మారిన ఏకకాల వినియోగ ప్లాస్టిక్‌ను పూర్తిగా నియంత్రించాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం స్థానిక వ్యాపారులతో అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు.. ప్లాస్టిక్‌కు బదులుగా బట్ట, గన్నీ సంచులను వాడాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను మాత్రమే అత్యవసరంగా వాడాలని స్పష్టం చేశారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండలి అధికారి కుమార్ పాటక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమ, విద్యారంగాల

## సమన్వయంతోనే ప్రగతి

**సాంకేతిక విభాగం డైరెక్టర్ రాజీవ్ జ్యోతి**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** అంతరిక్ష రంగంలో ఆవిష్కరణలు రావడానికి పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యం ఎంతో అవసరమని కేంద్ర అంతరిక్ష మంత్రిత్వ శాఖ సాంకేతిక విభాగం డైరెక్టర్ రాజీవ్ జ్యోతి పేర్కొన్నారు. బీవీఆర్ఐటీ కళాశాలలో నిర్వహిస్తున్న వామ్స్ అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే మాట్లాడుతూ.. అంతరిక్ష నిపుణుల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. సదస్సులో భాగంగా ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్ సెషన్‌లో సీఎస్ఐఆర్ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.బాలమతి చౌదరి, ఇస్రో శాస్త్రవేత్త డా.హిమాని సైనీ పాల్గొని సాంకేతిక రంగంలో మహిళల ప్రాధాన్యతను వివరించారు. సెమీకండక్టర్ మిషన్‌పై నిర్వహించిన వర్క్‌షాప్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో 18 దేశాల ప్రతినిధులు, విదేశీ శాస్త్రవేత్తలు, కళాశాల డైరెక్టర్ డా.లక్ష్మీ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు మెదక్‌లో మాత నల్ల పోచమ్మ అమ్మవారికి బండ్ల ఊరేగింపు

**అమ్మవారి కృపకు పాత్రులు కావాలి**

**ఆలయ ధర్మకర్తల పిలుపు**





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 12:** జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ మెదక్ లో వెలసిన శ్రీ మాత నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో మృగశిర కార్తెల సందర్భంగా (ఆదివారం) సాయంత్రం బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు ఎల్. లింగారెడ్డి, ఎల్. మల్లారెడ్డి, ఎల్. రాంరెడ్డి ఒక శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చార ణల మధ్య పంచామృతా భిషేకం నిర్వహించబడు తుందని తెలిపారు. అనంతరం పట్టు వస్త్రాలు,వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహి స్తామని పేర్కొన్నారు. అలాగే భక్తులచే అమ్మవారికి ఓడి బియ్యం సమర్పణ కార్యక్రమం ఉంటుందని, సాయంత్రం 6 గంటలకు బండ్ల ఊరేగింపు వైభవంగా జరుగుతుందని తెలిపారు.మెదక్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

## పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి

## మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 12:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా నిలుస్తూ, వారి ఫిర్యాదులను సక్రమంగా నమోదు చేయడంలో సహకరించాలని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరి స్తూ అవసరమైన సహాయం అందించాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, విధి నిర్వహణలో లోపాలు గుర్తించిన అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుం టూ క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శుక్రవారం మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ, వాటి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాల నతో విధులు నిర్వహించా లని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనదా రులకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించా రు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ, ముఖ్య కూడళ్లు, వ్యాపార ప్రాంతా లు, ప్రమాదకర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎప్పటిక ప్పుడు పనిచేసేలా చూడాలని అధికారులకు సూచించారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసి నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవం తంగా వినియోగించాలని తెలిపారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించా రు. ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట మెదక్ టౌన్ సీఐ మహేష్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం

**రూ.50 వేల చెక్కు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్**

**రాజన్న సిరిసిల్ల :** ఇద్దరు దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం అందజేశారు.బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం కొమురవ్వకు నలుగురు పిల్లలు. వారిలో ఇద్దరు దివ్యాంగులు.దివ్యాంగురాలైన సాగరిక,దివ్యాంగుడైన వేణు అనారోగ్యానికి గురయ్యారు.వారికి ప్రభుత్వ,ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించారు. కొమురవ్వ భర్త గల్ఫ్ కు వెళ్లి అక్కడే మరణించారు.ఆమెకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు.పిల్లలను చూసుకోవడం కోసం తాను ఇంటికే పరిమితమై పోయినది.కూలి పనులకు సైతం కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు.జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి జిల్లా సంక్షేమ అధికారితో విచారణ చేయించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు.దీంతో వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రూ.50 వేల చెక్కును అందజేశారు.భవిష్యత్తులో వారికి అవసరమైన సహాయ సహకారా లు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పీ.లక్ష్మీరాజంను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.తమ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు కొమురవ్వ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

## అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల లో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అభినందించారు.తంగళ్ళపల్లి మండలంలోని బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బుష్ర కౌసర్ 1000 మార్కులకు గాను 985 మార్కులు,బైపీసీ విభాగంలో ఎం.నందిని 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించినందుకు ప్రతిభా పురస్కారం ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇద్దరికి మొత్తం రూ.30వేలు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేసి అభినందించారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్,సంబంధిత పాఠశాలల ఇంచార్జి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లిలో అసంపూర్తి పనుల నిర్లక్ష్యం

## డివైడర్‌లో ఇరుక్కున్న మూగజీవాలు

**అన్నపురెడ్డిపల్లి :** భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లిలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు అస్తవ్యస్తంగా, అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరడంతో, తాజాగా సెంట్రల్ లైటింగ్ కోసం నిర్మించిన డివైడర్ కందకంలో ఒక గేదె ఇరుక్కుపోయి దయనీయ స్థితిలో ఉన్న దృశ్యం స్థానికులను కలచివేస్తోంది.?నిర్లక్ష్యానికి నిదర్శనం సెంట్రల్ లైటింగ్ కోసం తవ్విన గుంతను అలాగే వదిలేయడం వల్ల మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. పనులు సకాలంలో పూర్తి చేయకపోవడమే కాకుండా, కనీస భద్రతా చర్యలు కూడా చేపట్టకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు.?ప్రజాధనం వృథా – అధికారుల బాధ్యతారాహిత్యం కి?సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్టు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.? ఇలాంటి ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.?ప్రభుత్వ ప్రాజెక్టులు ప్రజల సౌకర్యం కోసం ఉండాలి కానీ, ఇలా మూగజీవాలకు మరణశాసనంగా మారడంపై

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని సన్మానించిన గౌడ గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన గౌడ బాంధవుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధాన సత్రం కొండగట్టు ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ కోల రాజేశం గౌడ్ లు శుక్రవారం బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సత్కరించి గౌడ నిత్యాన్నధాన సత్రం జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంద వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థులు రాజకీయంగా ఎదగాలని అన్ని రంగాలలో ముందుండి గౌడ జాతిని అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్ళాలని అన్నారు. రాజకీయ పార్టీలు ఏవైనా కాని గౌడ కులస్థులు ఐక్యంగా ఉండి గౌడ కులస్థుల సమస్యలపై పోరాడాలని కోరారు. మా గౌడ నాయకుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియామకం చేసిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా మేడిపల్లి సత్యం అందుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం అభివృద్ధి కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు..

## ఖమ్మం బాధితురాలని పరామర్శించిన హరీష్

**హైదరాబాద్ :** తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష దాడి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బాలికపై లైంగిక దాడికి యత్నించి, ఆమెను ఒక అపార్ట్‌మెంట్ మూడో అంతస్తు నుంచి కిందకు తోసేసిన ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంలో వెన్నెముక, పక్కటెముకలు, చేతులకు తీవ్ర గాయాలైన బాధితురాలు ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వివరాల్లోకి వెళితే.. జూన్ 6న ఖమ్మంలోని రాపర్తి నగర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. అదే అపార్ట్‌మెంట్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న మహమ్మద్ గౌస్, వాచ్‌మెన్ కుమార్తె అయిన సదరు బాలికను పైఅంతస్తులోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. బాలిక ప్రతిఘటిస్తూ కేకలు వేయడంతో, నిందితుడు ఆమెను భవనం పైనుంచి కిందకు తోసేశాడు. మొదట ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా భావించిన కుటుంబ సభ్యులు, బాలిక స్పృహలోకి వచ్చిన తర్వాత అసలు విషయం చెప్పడంతోగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనపై ఖమ్మం పోలీసులు పోక్సో (ఖూఅూా) చట్టం కింద కేసు నమోదు చేసి, 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆమె ఆహారం తీసుకుంటోందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ వెల్లడించారు.

**ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు**

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పరామర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ పాలనలో ప్రతిరోజూ 5 నుంచి 6 పోక్సో కేసులు నమోదవుతున్నాయని ఆయన ఆరోపించారు. బాధితురాలికి ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మెరుగైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. నిమ్స్‌లో మందులు ఉచితంగా లభించడం లేదని, పేద కుటుంబానికి చెందిన బాధితులు వాటిని బయట కొనాల్సి వస్తోందని ఆయన విమర్శించారు.

## నేనిప్పటికీ కాంగ్రెస్ లోనే వున్నారు

**హైదరాబాద్ :** శుక్రవారం నాడు నాంపల్లి కోర్టు లో కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ కేసు సంచలం సృష్టించింది. కేసులో పిర్యాదుదారు మహిళ తన వివరాలు లీక్ చేయడంపై కోర్టు ఆవరణలో ఆవేదన వ్యక్తం చేసింది. అయితే తన సమాచారాన్ని ఎవరు బయటపెట్టారో తెలియదని వాపోయింది. కొందరి వల్ల తనకు

# స్వర్గీయ ముత్యం ప్రవీణ్ స్మారకార్థం టోర్నమెంట్ ను ప్రారంభించిన భాస్కర్






**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 12:** స్వర్గీయ మిత్రుడు ముత్యం ప్రవీణ్ కుమార్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ నిర్వహించడం వారికి అర్పించే గొప్ప నివాళి అని బి ఆర్ ఎస్ నాయకుడు చౌరి గారి భాస్కర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారం లో స్థానిక హనుమాన్ ఆలయం పక్కన ఉన్న గ్రౌండ్ లో భాస్కర్ తన స్వంత నిధులతో ఆరు టీమ్లతో టోర్నమెంట్ ప్రారంభించారు. ప్రవీణ్ అనారోగ్యం తో మృతి చెందిన ఇప్పటికి యువత విస్మరించలేకుండా ఉన్నారు. అయన యువతతో ఎంతో కలుపుగోలుగా ఉన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కనుక ట్రోఫీలు/కిట్లు వంటి ముందస్తు ఏర్పాట్లతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. స్వర్గీయ మిత్రుడు ప్రవీణ్ పేరు మీద ట్రోఫీలు మరియు బహుమతులు ప్రత్యేకమైన మెమోరియల్ ట్రోఫీ లేదా షీల్డు అందజేయనున్నట్టు పేర్కొన్నారు. అయన ఆత్మకు శాంతి చేకూరాలనే భాస్కర్ కోరుకున్నారు .

# విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం

### మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శిక్షణ

### పరిశుభ్రమైన వంటశాలలు.. పోషకాహార భోజనాలే ధ్యేయం

### ప్రధానోపాధ్యాయులు, వంట కార్మికులకు అవగాహన కార్యక్రమం





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 12:** వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం అందించడంపై ఈ శిక్షణలో విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ, వంటకు ఉపయోగించే బియ్యాన్ని స్వచ్ఛమైన నీటితో బాగా కడగాలని, కూరగాయలను ఉప్పు నీటితో శుభ్రపరచిన అనంతరం మాత్రమే వినియోగించాలని సూచించారు. వంటశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య రక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూర్ ప్రధానోపాధ్యాయులు ఎన్. సీతారాం మాట్లాడుతూ, వంట కార్మికులు వంట సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్, గ్లౌజులు, మాస్క్ మరియు అప్రాన్ ధరించాలని సూచించారు. పరిశుభ్రత ప్రమాణాలను పాటించడం ద్వారా విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు పాల్గొని పలు సూచనలు, మార్గదర్శకాలను తెలుసుకున్నారు

# ప్రీ ప్రైమరి స్కూల్ ICDS కు అప్పగించాలి





**నర్సాపూర్ =ఖా కార్యాలయం ముందు ధర్నా, వినతి పత్రం.**
**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు.**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 12** రాష్ట్రంలో ప్రీ ప్రైమరి పాఠశాలల మూలంగా జ×ఖా నిర్వీర్యం ఐయే పరిస్థితి ఏర్పడిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ =ఖా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఐయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రీ ప్రైమరీ స్కూలు మూలంగా ఐసిడిఎస్ సంస్థకు ఏసర వచ్చిందని ఆయన అన్నారు ప్రభుత్వం ప్రియ ప్రయోగం మీద తీసుకురావడం ద్వారా అనేక అంగన్వాడి సెంటర్ మూతపడే అవకాశం ఉందని దీని మూలంగా అనేకమంది గర్భిణీ స్త్రీలు బాలింతలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఒకవేళ తీసుకురావాల్సి వచ్చినా ప్రియమైన స్కూళ్లను ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ కు అనుసంధానం చేయాలని ఆయన అన్నారు గత 50 సంవత్సరాలుగా గ్రామాలలో సుశీమరణాలు తగ్గించడంతోపాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాలు ఇవ్వడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారని గుర్తు చేశారు ప్రియ ప్రవీణ్ స్కూల్ రావడం ద్వారా పిల్లలు తగ్గడంతో పాటు సరైన పోషక విలువలు అందక అనేక మంది చిన్నపిల్లలు లబ్ధిదారులు నష్టపోతారని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చినప్పటికీ రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రీ ప్రైమరీ స్కూల్లో మరియు పీఎం శ్రీ స్కూల్ లను ఐసిడిఎస్ కు అప్పగించాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ అంగన్వాడి కార్యకర్తలు సువర్ణ విజయలక్ష్మి నాగరాణి ధనలక్ష్మి శశికళ తదితరులు పాల్గొన్నారు.

## గౌలిపురలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్

**హైదరాబాద్ :** గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్, 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఈ ఛాంపియన్ షిప్ పోటీలను తిలకించడానికి పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు నిర్వాహకులు పలువురు సంఘ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొననున్నారు. గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్ మరియు 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఈ ఛాంపియన్ షిప్ పోటీలను తిలకించడానికి పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు నిర్వాహకులు పలువురు సంఘ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొననున్నారు. గౌలిపురా లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, మిత్రా క్లబ్ లో తేదీ 13 జూన్ మరియు 14 జూన్ 2026 (రెండు రోజుల పాటు) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి మిత్రా వారియర్స్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో 15 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొంటారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర స్థాయి 15 సంవత్సరాల లోపు క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారు. మిత్ర వారియర్స్ బాక్సింగ్ క్లబ్ నిర్వాహకులు బి ఉదయ్ కుమార్, మహేష్ బాబు, భుజేందర్ బాబు, సందేశ్ సింగ్, ప్రేమ్ రాజ్ తదితరుల పర్యవేక్షణలో ఛాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయి. ఈ ఛాంపియన్ షిప్ పోటీలను తిలకించడానికి పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు నిర్వాహకులు పలువురు సంఘ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## కామారెడ్డి కాంగ్రెస్‌లో లుకలుకలు

### షబ్బీర్ అలీ పై పిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**కామారెడ్డి :** రేవంత్ తమ్ముడు కొండల్ రెడ్డి, షబ్బీర్ అలీ గ్రూప్ మధ్య విబేధాలు కామారెడ్డిలో తారాస్థాయికి చేరుకున్నాయి. టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి భార్య గడ్డం ఇందుప్రియ అలీపై పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఇందుప్రియ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. షబ్బీర్ అలీని బహిరంగంగా హెచ్చరిస్తున్నాను. షబ్బీర్ అలీ అన్న కొడుకు షేరు నన్ను అసభ్యంగా ట్రోల్ చేస్తున్నాడు. నేను క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నాననే నా మీద కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.నేను నా భర్త చంద్రశేఖర్ రెడ్డి( టీపీసీసీ జనరల్ సెక్రటరీ) నిత్యం ప్రజా సేవలోనే ఉంటాము. సీనియర్ నాయకుడిని అని చెప్పుకునే షబ్బీర్ అలీ మహిళల పట్ల ప్రవర్తించే తీరు ఇదేనా? బయట దేశాల నుండి షబ్బీర్ ఆలీ సోషల్ మీడియాలో నా మీద అసభ్య పోస్టులు వేయిస్తున్నాడు. చర్ల రాజేష్ అనే సీనియర్ నాయకుడిని నేను బాబాయ్ అని పిలుస్తాను, అతను కూడా నా మీద వేసిన ట్రోల్స్ అన్ని గ్రూపులో షేర్ చేశాడు. నా గురించి ప్రచారం చేసేటప్పుడు మీ ఇంట్లో కోడలు, భార్య గుర్తుకురాలేదా. షబ్బీర్ అలీ అరాచకాల గురించి రాహుల్ గాంధీకి కూడా ఫిర్యాదు చేస్తానని అన్నారు.

## క్రికెట్ ఆడిన మల్లారెడ్డి

**హైదరాబాద్ :** మేడ్చల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మాజీ మంత్రి మల్లారెడ్డి సరికొత్త అడుగులు వేశారు. స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త విద్యా సంస్థలను ఆయన ప్రారంభించారు. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాల బ్రాంచ్‌లను మల్లారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సరదాగా గడిపారు. వారితో క్రికెట్ ఆడి, అక్కడి వాతావరణంలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ మల్లారెడ్డి చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ... తనను వరుసగా మూడుసార్లు గెలిపించిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. వారికి కృతజ్ఞతగా వారి పిల్లలకు అతి తక్కువ ఫీజులతోనే నాణ్యమైన కార్పొరేట్ విద్యా సౌకర్యాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక సీఎంఆర్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని పాఠశాలలను ప్రారంభిస్తామని, నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయడమే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్లు శ్రీదేవి, శిరీష, మున్సిపల్ చైర్మన్ జామూ రవి, మాజీ లైబ్రరీ చైర్మన్ భాస్కర్ యాదవ్, జగన్ రెడ్డి, దయానంద్ యాదవ్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఐసెట్-2026 ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించిన టీజీ ఐసెట్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలతో పాటు అభ్యర్థుల ర్యాంకు కార్డులను కూడా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే 13, 14 తేదీల్లో ఈ కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షను నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 56,000 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష అనంతరం మే 29న ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు, తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను తిఇవబి.బిణఇఫ్త్రవ.జీఇ.తిని అనే అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి ర్యాంకు కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ర్యాంకు కార్డులో సెక్షన్ల వారీగా సాధించిన మార్కులు, మొత్తం నార్మలైజ్డ్ స్కోర్, ర్యాంకు వివరాలను పొందుపరిచారు. జూలై నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ జరగనుంది.

## 2047 నాటికి వికసిత్ భారత్‌గా మార్చడమే లక్ష్యమన్న అరుణ

**హైదరాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుస్థిర నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన గుర్తింపును సొంతం చేసుకుందని బీజేపీ ఎంపీ డీకే అరుణ కొనియాడారు. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బలమైన వ్యూహంతో ముందుకు సాగుతోందని ఆమె స్పష్టం చేశారు. మహిళా సాధికారత, అన్నదాతల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను అరుణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2030 నాటికి దేశవ్యాప్తంగా 3 కోట్ల మంది మహిళలను 'లఖ్‌పతి, క్రోర్‌పతి దీదీలు'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. అలాగే వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ, రైతులకు ఎకరాకు రూ. 24 వేల వరకు ఎరువుల సబ్సిడీని అందిస్తోందని, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు ప్రజల జీవితాల్లో ఎంతో భరోసానిచ్చాయని వివరించారు. మోదీ తీసుకున్న సాహసోపేతమైన, విప్లవాత్మక నిర్ణయాల వల్లే భారత్ నేడు ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అరుణ మీడియాతో వ్యాఖ్యానించారు. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉగ్రవాదంపై కేంద్రం ఉక్కుపాదం మోపిందని చెప్పారు.